హామీల అమలులో సీఎం విఫలం

- కాంగ్రెస్ పాలనలో కరువు.. ఎండుతున్న పాలాలు
- ప్రభుత్వ వైఫల్యాలే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారాస్త్రాలు
- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పులఈశ్వర్‌ను సన్మానిస్తున్న నాయకులు

ధర్మారం,మార్చి 10: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను పథకాలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను దగా చేస్తున్నదని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని బొమ్మరెడ్డిపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాలులో ఆదివారం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం న్విహించారు. పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారై తొలిసారిగా మండలానికి వచ్చిన ఈశ్వర్‌కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తాము ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని ఆయన అన్నారు. డిసెంబర్ 9న రైతుల రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రస్తు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎలా అడుగుతుందని ప్రశ్నించారు. యాసంగి పంటలకు సాగునీరు అందించడంలోనూ కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. సాగు నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరు అందించి రైతులను కాపాడిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో గోదావరి ఎడారిగా కనిపించేదని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నిండుకుండలా మార్చారని చెప్పారు. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక గోదావరి మళ్లీ ఎడాదిరిని తలపిస్తున్నద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తో రాష్ట్రంలో తిరిగి కరువు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా ఉపయోగించానారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇచ్చారు. సమావేశానికి పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ అధ్యక్షత వహించగా పీఏసీఎస్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు దాడి సదయ్య, గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు,పార్టీ నాయకులు పూస్కూరు జితేందర్ రావు,పూస్కూరు రామారావు,పాకాల రాజయ్య, ఎగ్గెల స్వామి, పెంచాల రాజేశం,పాక వెంకటేశం,ఆవుల శ్రీనివాస్, ద్యాగేటి ఉదయ్ యాదవ్, దొనికెని తిరుపతి, గుజ్జేటి కనకలక్ష్మి,ఆవుల లత,మోకెనపల్లి రాజమ్మ,కాంపల్లి అపర్ణ, మార్క సంధ్య పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

రక్తదాన శిబిరం

జ్యోతినగర్, మార్చి 10: జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎన్టీపీసీలోని టాటా ప్రాజెక్టు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రాజెక్టు హెడ్ సైట్ కార్యాలయంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. సైట్ హెడ్ ఆఫీసర్ సతీమణి ప్రతిభా మిశ్రా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ బొప్పు సతీశ్, కోశాధికారి కే సత్యపాల్‌రెడ్డి, సభ్యులు మధుసుదన్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, టాటా ప్రాజెక్టు హెచ్ఆర్ హెడ్ మట్ట వంశీ, ఇంజినీర్లు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ధర్మారం,మార్చి10: ధర్మారం మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో ఆదివారం ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ పూస్కూరు పద్మజ,సభ్యుల ఆధ్వర్యంలో ఇట్టి ఉత్సవాలను చేపట్టారు. ఈ నెల 13న ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వనరులను సద్వినియోగం చేసుకోవాలి

- రామగుండం సీపీ శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ అరుణశ్రీ
- మంథనిలో మెగాజాబ్ మేళా

నియామక పత్రాలు అందుకున్న వారితో అదనపు కలెక్టర్ అరుణశ్రీ

మంథని, మార్చి 10: యువత తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి సారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్‌లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్(టీఎస్-ఎస్టీఈపీ)ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ మెగా జాబ్ మేళాను రామగుండం సీపీ ప్రారంభించారు. జాబ్ మేళాను అదనపు కలెక్టర్ అరుణశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడారు. ప్రైవేట్ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలియజేస్తూ అర్హులైన వారికి వెంటనే ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళాను జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. 65కు పైగా ప్రైవేట్ కంపెనీలతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 1377మంది అభ్యర్థులు టీఎస్-ఎస్టీఈపీ పోర్టల్‌లో తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 330 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 629 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో ఏ సురేశ్, జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు, మంథని ఎంపీపీ కొండ శంకర్, రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్య, ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ మన్మోహన్, అధికారులు, సిబ్బంది, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ఎజెండా

- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్
- రూ.6.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వేదికపై ముందువరుసలో ఓ కార్పొరేటర్ భర్త

కోల్‌సిటీ, మార్చి 10: రామగుండం నియోజక వర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజా సంక్షేమమే ఎజెండా అని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 6.5 కోట్లలతో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిధుల కొరతతో సతమతమవుతున్న నియోజక వర్గానికి తాను గెలిచిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టితో మాట్లాడి కార్పొరేషన్‌కు రూ.150 కోట్లు తెచ్చానని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్వి, బొంతల రాజేశ్, అడ్డాల స్వరూప, బాల రాజ్‌కుమార్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమమా..? రాజకీయ సభనా?

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జరిగిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమం రాజకీయ సభను మరిపించేలా నిర్వహించడం పలు విమర్శలకు దారి తీసింది. వేదిక ముందు వరుసలో కార్పొరేటర్ల భర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు కూర్చొని హంగామా చేయగా, కనీసం నగర కమిషనర్‌కు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురి చేసింది. అధికారిక కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాజకీయ సభగా మార్చివేయడం విమర్శలకు తావిచ్చింది. ఈ కార్యక్రమానికి కమిషనర్ గానీ, డిప్యూటీ కమిషనర్ గానీ అధ్యక్షత వహించాల్సి ఉంది. కానీ, కాంగ్రెస్ నాయకులు తమకు అనుకూలంగా మల్చుకునారు. ఆ పార్టీ కార్పొరేటర్ బొంతల రాజేశ్ అధ్యక్షత వహిస్తూ వేదిక మీదకు ఒక్కొక్కరిని పిలిచారు. అదే వేదికపై కార్పొరేటర్ల భర్తలే గాకుండా సాధారణ కార్యకర్తలను కూడా పిలిచి కూర్చోబెట్టడంతో అందరూ విస్తుపోయారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు

మౌలిక వసతుల కల్పనకు కృషి

సుల్తానాబాద్ రూరల్,మార్చి10: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సాంబయ్యపల్లి, గొల్లపల్లి, నారా యణ రావుపల్లె, ఐతరాజ్‌పల్లి, గర్రెపల్లి, నర్సయ్య పల్లిలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. నర్సయ్యపల్లిలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నర్సయ్యపల్లి జీపీ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి పార్లమెంట్ ఎన్నిక తర్వాత నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు గట్టు శ్రీనివాస్, ఎర్రం విజయ-రమణరెడ్డి, పులి అనూష, పొన్నాల అనిత-అంజయ్య, మీస లక్ష్మి సత్యనారాయణ, గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, సతీశ్, దామోదార్‌రావు, బండారి రమేశ్, రాజిరెడ్డి, పులి వెంకటేశం, తిరుమల్‌రావు, కల్లెపల్లి జానీ, పసెడ్ల తిరుపతి, దేవమ్మ, వెంకన్న, ఆయా జీపీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం కాట్నపల్లి, కనుకుల, రామునిపల్లి, రేగడిమద్దికుంట గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఓదెల, మార్చి 10: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకున్నారు. స్వామి వారికి ఇష్టమైన పట్నాలు వేశారు. బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఇంటిల్లిపాది స్వామి వారిని దర్శించుకుని సల్లంగా చూడాలని వేడుకున్నారు. ప్రస్తుతం జాతర సమయం కాకున్నా భక్తులు ఆలయానికి రావడంతో సందడిగా కన్పించింది.

10.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి యూరియా గూడ్స్ రైలును ప్రారంభిస్తున్న సీజీఎం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 10 : ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి ఉత్పత్తి చేసిన 10.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను బయటకు సరఫరా చేసినట్లు యాజమాన్యం పేర్కొంది. శనివారం నాటికి తెలంగాణ రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు రైల్వే వ్యాగిన్ల ద్వారా 350 రేక్‌ల యూరియాను తరలించామన్నారు. ఈ మేరకు 350వ రవాణా గూడ్స్ రైలును ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా, అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సరఫరా చేసిన యూరియా వివరాలను వెల్లండించారు. తెలంగాణకు 4,18,805.64 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 1,44,198.90 మెట్రిక్ టన్నులు, కర్ణాటకు 1,66,322.70 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 69,860.43 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌ఘడ్‌కు 78,051.15 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 93,770.73 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 63,217.98 మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

మంథని, మార్చి 10: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. మంథని పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. రామగుండం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సారి మంథని ఠాణాకు వచ్చిన సీపీ శ్రీనివాసులుకు గోదావరిఖని ఏసీపీ రమేశ్, మంథని సీఐ వెంకటేశ్వర్లు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌తో పాటు, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, ప్రాజెక్ట్‌లు, ముఖ్యమైన ప్రదేశాలు, పంచాయతీలు, అనుబంధ గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్స్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

మంథని : మాట్లాడుతున్న సీపీ శ్రీనివాసులు

రామగిరి ఠాణా సందర్శించిన సీపీ

రామగిరి, మార్చి 10: రామగిరి ఠాణాను రామగుండం సీపీ శ్రీనివాసులు సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి ప్రధానంగా నేరాల, కేసుల నమోదు వివరాలపై ఆరా తీశారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట గోదావరిఖని ఏసీపీ రమేశ్, మంథని సీఐ,ఎస్ఐ తదితరులున్నారు.

అమాత్యుని కోసం ఆగిన భూమిపూజ

గోదావరిఖని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై కప్పి ఉన్న ముసుగు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 10: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో రూ.142 కోట్ల వ్యయంతో జీప్లస్ 3 అంతస్తుల్లో 350 పడకల దవాఖాన భవన నిర్మాణానికి భూమిపూజ ఆదివారం జరుగాల్సి ఉండగా అర్ధాంతరంగా రద్దయింది. మంత్రి శ్రీధర్‌బాబు హాజరుకాకపోవడంతో భూమిపూజ రద్దయినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్ తెలిపారు. మంత్రి పర్యటన రద్దుతోనే భూమిపూజను తాత్కాలికంగా రద్దు చేసుకున్నట్లు చెప్పారు. అయితే, శనివారం రాత్రి మంత్రి పర్యటన రద్దయిన ప్పటికీ అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియకపోవడం గమనార్హం.

బహుమతులు ప్రధానం..!

కమాన్‌పూర్, మార్చి 10: మహాశివరాత్రి పర్వదినం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైట్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండల కేంద్రంలోనిఆదివరహ స్వామి కల్యాణ మండపంలో ఆదివారం బహుమతులు అందజేశారు. కమాన్‌పూర్ ఎస్ఐ చంద్రశేఖర్ కమాన్‌పూర్ మహదేవ జట్టుకు ప్రథమ బహుమతి అందించారు. రూ, 1016లను మాజీ ఎంపీపీ ఇనగంటి ప్రేమలత అందజేశారు. ద్వితీయ బహుమతిని కాటారం జట్టుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి ప్రైజ్ మనీ రూ, 5016లను అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నైట్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 26 జట్లు పోటీపడ్డాయి. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

మంథని, మార్చి 10: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంథనిలో అంబేద్కర్‌చౌరస్తాలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. నాయకులు బూడిద గణేశ్, బెజ్జంకి డిగంబర్, బూడిద తిరుపతి, మంథని లింగయ్య, కొయ్యల మొండి పాల్గొన్నారు.

కమాన్‌పూర్, మార్చి 10: మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, మాజీ సర్పంచ్ నీలం సరిత,మాజీ ఎంపీటీసీలు కొట్టె భూమయ్య, పిల్లి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మండల అధ్యక్షుడు పొన్నం నవీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోసంఘం అధ్యక్షుడు అంబటి కనకయ్య, నాయకులు పొనగంటి రాజనర్సు, జూల మోహన్, రాజు, భూపెల్లి మల్లేష్, నక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, మార్చి 10: కల్వచర్లలో బీఎస్పీ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి జనగామ రవికుమార్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పులిపాక బొంద్యాలు, మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, జాపతి శేఖర్, సత్యం, బొంకూరి పోచం, రొడ్డ సంపత్, కన్నూరి సంపత్, రాజు, దండె వేణు, ఒడితెల శ్రీనివాస్, ప్రభాకర్, ఇరుగురాల సంపత్, సాగర్, రమేశ్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, మార్చి 10: దేశంలోని మహిళల విద్యాభివృద్ధికి, స్త్రీల హక్కుల కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే మరువలేనివని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఊష, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. బీఎస్పీ, సీపీఎం జిల్లా కార్యాలయాల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, నాయకులు నక్క తిరుపతి, సాతూరి అనిల్, నర్ల గోపాల్, కొమురయ్య, ప్రశాంత్, ప్రసాద్, సౌజన్య, సాగర్, సీపీఎం డివిజన్ కమిటి కార్యదర్శి సీపెల్లి రవీందర్, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, శివాజీ, నవీన్, బిట్టు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఎంకేఈడబ్ల్యూఏ ఆధ్వర్యంలో మహిళలకు పురస్కారాలు

పెద్దపల్లి/మంథని మార్చి10: మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. మహిళా పురస్కార్ అవార్డులు ప్రధానం చేశారు. పెద్దపల్లి జిల్లా నుంచి ఈర్ల శోభారాణి(పీజీ హెచ్ఎం), అనాసి. జ్యోతి (ఎస్ఏ తెలుగు), బండ రజిత (డీఎల్), పురుమల్ల అరుణ(ఎస్‌జీటీ) సత్కరించారు. పెద్దపల్లి అధ్యక్షుడు తూము రవీందర్, కార్యదర్శి రేగళ్ల రమాకాంత్ వారిని అభినందనందించారు.

సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు

ప్రభుత్వ వైద్యశాలలో అరకొర వసతులు

ఊడిపోతున్న కిటికీ

కూలిన ప్రహరీ

- ఊడిపోతున్న కిటికీలు, తలుపులు
- కూలిన ప్రహరీ
- సిబ్బంది కొరత
- పట్టించుకోని అధికారులు

ముత్తారం, మార్చి 10: ముత్తారంలోని ప్రభుత్వ వైద్యశాల సౌకర్యాల లేమితో సతమతమవుతున్నది. మండలంలోని ప్రజలు వైద్యం కోసం ఈ దవాఖానకు వస్తుంటారు. సుమారు రోజు 150 నుంచి 250 మంది ఓపీ చూపించుకుంటారు. అలాంటి ఈ దవాఖానలో కనీస వసతులు కరువయ్యాయి. దవాఖానలోని దర్వాజలు, కిటికీలు, తలుపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వెంటిలేటర్స్ ఊడిపోవడంతో కోతులు వచ్చి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బోరు ఉన్నా పని చేయడం లేదు. దీంతో పక్కనే పంచాయతీ వాటర్ ట్యాంక్ ఉండడంతో ఆ నీళ్లనే వాడుతున్నారు. ఆ నీళ్లు రాని రోజు హాస్పటల్‌లో నీటి కష్టాలు తప్పవు, దవాఖానకు వచ్చే రోగుల కోసం ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వాటర్ ప్యూరిఫైర్ ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం దానికి మరమ్మతు చేయించకపోడంతో మూలన పడింది. హాస్పిటల్ చుట్టూ ఉన్న ప్రహరీ కూలిపోయింది. దీంతో దవాఖానలోకి పందులు, కుక్కలు వస్తున్నాయి. డెలివరీ రూం, డాక్టర్ రూంలో ఉన్న ఏసీలు కూడా పని చేయడం లేదు. వర్షాకాలంలో బిల్డింగ్ మొత్తం ఊరుస్తుండడంతో వైద్య పరికరాలు, మందులు పడావుతున్నాయి.

సిబ్బంది కొరత..

ముత్తారం ప్రభుత్వ హస్పిటల్‌లో ఆరు పడకల సౌకర్యం ఉన్నది. ప్రభుత్వ వైద్యుడు రోజూ వస్తున్నా తగిన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు స్టాఫ్ నర్సులు, కేశన్‌పల్లి, అడవిశ్రీరాంపూర్‌కు ఏఎన్ఎంలు కావాల్సి ఉంది. రాత్రి పూట ఎవరైనా అనారోగ్యంతో వస్తే సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులకు గురికాక తప్పడం లేదు . ఇప్పటికైనా హాస్పిటల్‌కు తగినంత సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

సిబ్బందిని త్వరలో నియమిస్తాం :
ప్రమోద్ కుమార్ జిల్లా వైద్యాధికారి

ముత్తారం ప్రభుత్వ హాస్పిటల్‌కు సిబ్బంది కొరత ఉన్నది వాస్తవమే. త్వరలోనే పూర్తి స్థాయి